ఆత్మీయ స్వాగతం

పోర్టు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం మచిలీపట్నం వచ్చారు. ఈ సందర్భంగా తిరువూరు, మైలవరం, నూజివీడు ఎమ్మెల్యేలు కె.రక్షణ నిధి, వసంత వెంకటకృష్ణప్రసాద్, మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, మచిలీపట్నం





ఎలక్ట్రానిక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కల్యాణ్

తిరువూరు/గంపలగూడెం: తిరువూరు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాకా కల్యాణ్, ఉపాధ్యక్షుడిగా ఎం. రాంబాబు, కార్యదర్శిగా పీ శ్రీను, సంయుక్త కార్యదర్శిగా చరణ్, కోశాధికారిగా హరినాథ్ ఎన్నికయ్యారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

నూజివీడు: మండలంలోని పోలసానపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. 50 శాతం రాయితీపై ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తోందని రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జి ఎస్.వరలక్ష్మి తెలిపారు.

క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ముసునూరు: అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులు బోధించే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వేల్పుచర్ల హైస్కూల్ హెచ్‌ఎం నాగేంద్రరావు అన్నారు. మండలంలోని వేల్పుచర్లలో సోమవారం ఉపాధ్యాయులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించి, బడి ఈడు బాలలను గుర్తించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ మన బడి నాడు–నేడులో సుందరీకరించిన తరగతి గదుల్లో, సుశిక్షితులైన ఉపాధ్యాయులు బోధించే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు.

సీఈకి అభినందనలు తెలిపిన నాయకులు

ఇబ్రహీంపట్నం: ఇటీవల కాలంలో ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.నవీన్‌గౌతమ్‌ను ఆంధ్రప్రదేశ్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ 129, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఎఫ్ 2306 నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. నాయకులు మోదుగు మోహనరావు, పాలప్రసాదరావు, రవీంద్రకుమార్, అజయ్‌కుమార్, చంద్రశేఖర్, కే బాజీ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ఇబ్రహీంపట్నం: ఆర్టీసీ ఉద్యోగులు వేసవి తీవ్రత తట్టుకునేందుకు డిపో మేనేజర్ ఏ సుబ్రహ్మణ్యం తన సొంతఖర్చులతో మజ్జిగ పంపిణీ చేశారు. వీటితో ప్రభుత్వం సమకూర్చిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సోమవారం అందజేశారు. వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు సూచించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ముసునూరు: నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మంగళవారం ముసునూరు మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీడీఓ జి.రాణి సోమవారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరగనున్న సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రలకు జరుగనున్న సత్కారాల కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు

రెడ్డిగూడెం: మండలంలోని మద్దులపర్వ ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఏపీ మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ వి. వీరరాజు సోమవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 75, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150 చెల్లించి ఈ నెల 25వ తేదీ లోపు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. జూన్ 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు మద్దులపర్వ ఏపీ మోడల్ స్కూల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం

కొణిజెర్ల(గంపలగూడెం): కొణిజెర్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సభ్యురాలైన కటుకూరి విక్టోరియ(60) అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా మట్టి ఖర్చులకుగాను రూ.10వేల ఆర్థిక సాయంగా సొసైటీ నుంచి సోమవారం అందజేశారు. మృతురాలి కొడుకు నాగరాజుకు సొసైటీ అధ్యక్షుడు ఉవెంకట కృష్ణారావు ఈ మొత్తాన్ని అందజేశారు.

తక్షణ సాయంగా రూ.10 వేలు అందజేత

దుందిరాలపాడు(గంపలగూడెం): మండలంలోని దుందిరాలపాడులో మోదుగు కుటుంబరావు(49) అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా వైఎస్సార్ బీమాలో భాగంగా తక్షణ సాయంగా కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లు

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు


వలంటీర్ల సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: వలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్రంలోని ప్రజలకు వారధుల్లాంటి వారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం నూజివీడు మండలం, పట్టణంలోని వలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన విధంగా వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రభుత్వ పథకాలను ప్రజల గడపవద్దకు తీసుకెళ్లారన్నారు. వలంటీర్ల వ్యవస్థ వల్లనే రాష్ట్రంలోని ప్రభుత్వ పథకాలన్నీ సమర్థవంతంగా అర్హులందరికీ అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసి చూపించారన్నారు. చంద్రబాబు 2014లో 600ల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నూజివీడు పట్టణంలో 3,266 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి అందరికీ పక్కా గృహాలను మంజూరు చేసిందన్నారు. ఇప్పటివరకు 1,286 గృహాలు నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నాయని, 816 గృహాలు బేస్‌మెంట్ లెవెల్ పూర్తయ్యాయన్నారు. చంద్రబాబు పాలనలో ఒక్క సెంట్ నివేశన స్థలం కూడా ఇవ్వలేదన్నారు. వలంటీర్ల వ్యవస్థపై ప్రారంభంలో చంద్రబాబు దుష్ప్రచారం చేశాడని, అయితే కరోనా సమయంలో చంద్రబాబు హైదరాబాద్‌ను విడిచి రాకపోయినా వలంటీర్లు మాత్రం తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రతి ఇంటికీ తమ సేవలను అందించారని గుర్తుచేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, ఎంపీడీఓ అలీఖాన్, వైస్ ఎంపీపీ స్వర్ణలత, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పోలిమెట్ల శివ పాల్గొన్నారు.

‘స్పందన’ అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్


నూజివీడులో స్పందన అర్జీలు తీసుకుని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

నూజివీడు: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో ఎలాంటి అలసత్వం వద్దని, గడువులోగా అర్జీలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. స్పందనలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఏడు అర్జీలు అందాయి. డీఎల్‌డీఓ పీ వెంకటరత్నం, డీఎల్‌పీఓ సుందరి, ఐసీడీఎస్ నూరాణి, ఏడీఏ విద్యాసాగర్ పాల్గొన్నారు.

‘స్పందన’లో ఏడు అర్జీలు

గంపలగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఏడు అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం నాగరాజు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ సభ్యుడికి సత్కారం


జెడ్పీటీసీ సభ్యుడు డా.ప్రతాప్‌ను సత్కరిస్తున్న చైర్‌పర్సన్ దంపతులు

ముసునూరు: ఇటీవల గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించిన ముసునూరు జెడ్పీటీసీ సభ్యుడిని కృష్ణా జిల్లా పరిషత్‌లో ఘనంగా సన్మానించారు. మచిలీపట్నంలోని కృష్ణా జెడ్పీ కార్యాలయంలో సోమవారం ముసునూరు జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్‌ను, చైర్‌పర్సన్ ఉప్పాల హారిక రాము దంపతులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో రమణక్కపేట వైఎస్సార్ సీపీ నాయకులు కరంచంద్ గాంధీ, రామకృష్ణ, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

నేటి నుంచి వలంటీర్లకు పురస్కారాలు

తిరువూరు: నియోజకవర్గంలోని వలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాలను 23, 24 తేదీల్లో ఎమ్మెల్యే రక్షణనిధి ప్రదానం చేస్తారు. 23న ఏకొండూరు, విస్సన్నపేట, 24న తిరువూరు మండల పరిషత్ కార్యాలయాల్లో జరిగే వలంటీర్ల సన్మాన కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొంటారు.

చాట్రాయి: గ్రామ వలంటీర్లకు మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఝాన్సీరాణి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా సన్మానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

విస్సన్నపేట: మండలంలోని గ్రామ వలంటీర్ల సేవలకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ సోమవారం తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.రక్షణనిధి పాల్గొంటారని పేర్కొన్నారు.

రైతుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్


సొసైటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వసంత, తన్నీరు నాగేశ్వరరావు

పుల్లూరు(మైలవరం): రైతుల సర్వతోముఖాభివృద్ధికి వైఎస్సార్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం మండలం పుల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ భవన పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుల్లూరు గ్రామంలో రూ.42.92లక్షల వ్యయంతో దివుల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్(సొసైటీ) భవన పునర్నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో 28 సొసైటీలకు గాను 14 సహకార సంఘాల భవన సముదాయాల నిర్మాణాలకు తన హయాంలో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సొసైటీ స్థలదాతల వారసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సంక్షిప్తం

పోలీసుల చర్యలపై స్పందనలో ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం: పోలీసుల తీరుపై విజయవాడ ‘స్పందన’లో కుంచం మల్లికార్జునరావు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 8న ఒక వ్యక్తి మా ఇంటి వద్ద ఉండగా ‘మీరు ఎవరు’ అని ప్రశ్నించినందుకు అక్కడి నుంచి వెళ్లి పోలీస్ స్టేషన్‌లో తనపై అక్రమ కేసు బనాయించారని పేర్కొన్నారు. పోలీసులు తనను సెల్‌లో వేసి సాయంత్రం వరకు ఉంచినట్లు ఫిర్యాదులో తెలిపారు. గ్రంథాలయ అధికారి సమయానికి గ్రంథాలయానికి రావడంలేదని ఆ శాఖ తనిఖీ అధికారికి ఫిర్యాదు చేసినప్పటి నుంచి తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తగిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై సీఐ పి.శ్రీనును వివరణ కోరగా ఓ కేసులో సాక్షిగా ఉన్న వ్యక్తిని బెదిరించడం వలన అతడ్ని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించామని పేర్కొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

జి.కొండూరు: ఐదేళ్లుగా ఒక యువతిని ప్రేమిస్తూ మరో యువతిని వివాహమాడేందుకు సిద్ధపడిన ఓ యువకుడిపై జి.కొండూరు పోలీసుస్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. జి.కొండూరు మండల పరిధి గడ్డమణుగు గ్రామానికి చెందిన సైదులు అదే గ్రామానికి చెందిన కె.కీర్తి అనే యువతిని ఐదేళ్లుగా ప్రేమిస్తున్నానంటూ శారీరకంగా దగ్గరయ్యాడు. ఈ క్రమంలో ఇటీవల సైదులు మరో యువతిని వివాహం చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కీర్తి, తనకు న్యాయం చేయాలంటూ జి.కొండూరు పోలీసులను ఆశ్రయించింది. బాధిత యువతి నుంచి ఫిర్యాదు అందుకున్న జి.కొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థులకు దస్తూరీ పోటీ

పెనుగొలను(గంపలగూడెం): వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పెనుగొలను, గంపలగూడెంశాఖా గ్రంథాలయాల్లో సోమవారం విద్యార్థులకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పెనుగొలనులో బాల బాలికలకు ఇంగ్లిష్ దస్తూరీ పోటీలు నిర్వహించి జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ముగ్గురు చొప్పున ఎంపిక చేసి విజేతలకు షిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నోట్‌బుక్‌లను అందజేశారు.

చాట్రాయి: మండలంలోని చనుబండ, చాట్రాయి గ్రంథాలయాల్లో సోమవారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

గోపవరంలో..

గోపవరం (ముసునూరు): చిన్నారులకు సామాజిక జ్ఞానాన్ని (జనరల్ నాలెడ్జ్) అలవాటు చేయాలని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. గోపవరం గ్రంథాలయ శాఖాధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో 15వ రోజు సోమవారం విద్యార్థులకు రాష్ట్రాలు, దేశాలు–వాటి రాజధానులు అనే అంశంపై శిక్షణ ఇచ్చారు.

నూజివీడు: మండలంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు.

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్‌కు సన్మానం

కొత్తగూడెం(మైలవరం): ది కృష్ణా మిల్క్ యూనియన్ ప్రవేశ పెట్టిన క్షీరబంధు, కల్యాణమస్తు వంటి పథకాలను పాల ఉత్పత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. మైలవరం మండలం కొత్తగూడెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం కార్యాలయాన్ని ది కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సోమవారం సందర్శించారు. ఆంజనేయులు చైర్మన్ పదవి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంఘం సభ్యులు కేక్ కట్ చేసి అభినందించారు. కొత్తగూడెం సంఘం అధ్యక్షుడు అప్పిడి సాంబిరెడ్డి, వేతన కార్యదర్శి వెంకటరెడ్డి, సంఘం మాజీ అధ్యక్షులు మోహన రెడ్డి ఆంజనేయులును సన్మానించారు.

ఆసరా నగదు ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు జమ

గంపలగూడెం: ఆసరా మూడో విడత నగదు మండలంలోని అన్ని స్వయం సహాయక సంఘాల బ్యాంక్ పొదుపు అకౌంట్‌కు జమ అయినట్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు వి.లింగమ్మ, వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం నాగరాజు తెలిపారు. ఆయా గ్రూపులకు జమ చేసిన ఆసరా నగదుకు సంబంధించి వివరాలతో ముద్రించిన బ్రోచర్లను సోమవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో వెలుగు మిత్రలకు అందజేశారు.

పత్రికా ప్రకటన